క్లుప్తంగా

విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ మండలం అవంతీపురంలో బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియ చేయాలని వైద్యులకు సూచించారు.

అనుమతులు లేకుండా నిర్వహిస్తే చర్యలు



ఇటుక బట్టీలను పరిశీలిస్తున్న తహసీల్దార్

చింతపల్లి: గ్రామాల్లో అనుమతులు లేకుండా బట్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రమాకాంత్ శర్మ హెచ్చరించారు.మంగళవారం మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను ఎంపీడీఓతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గ్రామాల్లో ఇటుక బట్టీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.నసర్లపల్లి గ్రామంలో సుమారుగా 8బట్టీల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ సునీత తోపాటు పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం



వృద్ధులను సన్మానిస్తున్న సభ్యులు

దేవరకొండ: పట్టణంలోని వృద్ధాశ్రమంలో మంగళవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధులను సన్మానించారు.అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న వారిని అక్కున చేర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చేరదీయాలని అన్నారు. కార్యక్రమంలో మాదిరెడ్డి సంధ్యారెడ్డి,రావిరాల వీరయ్య,అంకం చంద్రమౌళి,ఆలంపల్లి శ్రీనివాసులు,వనం బుచ్చయ్య,తదితరులున్నారు.

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మిర్యాలగూడ అర్బన్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షుడు ఎండీ.మునీర్ అన్నారు. మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోషియేషన్ సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గూడపూరి లక్ష్మణ్, రవినాయక్, సుధాకర్, వడ్డె రాజు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అదనపు బాధ్యతల స్వీకరణ

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి ఇంచార్జి ఎంపీడీఓగా పని చేస్తున్న కరుణాకర్‌రావు సెలవుపై వెళ్లడంతో ఎంపీఓగా పని చేస్తున్న మొహసిన్ బిన్ అహ్మద్‌కు అదనపు ఎంపీడీఓగా పూర్తి బాధ్యతలను మంగళవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఆశయాలను సాధించాలి

కనగల్ : విద్యార్థులు గాంధీజీ ఆశయాలను, సిద్ధాంతాలను పాటించాలని పాఠశాల హెచ్ఎం పద్మ, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని చిన్న మాదారం జెడ్పీ పాఠశాలలో ముందస్తుగా గాంధీజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. నేటి తరం విద్యార్థులు గాంధీజీ జీవితాన్ని చదివి ఆచరించాలని కోరారు. విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

తీగల కింద బిక్కు బిక్కుమంటూ..

- ప్రకాశ్‌నగర్‌లో ఇళ్ల మధ్య హైటెన్షన్ లైన్
- సమస్య పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు
- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీవాసుల ఆందోళన



మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో ఇళ్లపై నుంచి వెళ్తున్న 33/11 కేవీ విద్యుత్ లైన్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 9వ వార్డు ప్రకాశ్‌నగర్ వాసులు విద్యుత్ తీగల కింద బిక్కుబిక్కుమంటూ బతుకు వెళ్లదీస్తున్నారు. దశాబ్దాలుగా విద్యుత్ హైటెన్షన్‌లైన్‌తో అనేక ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని పలు మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకునే వారు కరువయ్యారు. మున్సిపాలిటీలో గల వాసవీ మిల్లు నుంచి 33/11 కేవీ విద్యుత్‌లైన్ ప్రకాశ్‌నగర్ మీదుగా త్రిపురారం మండలం పెద్ద దేవులపల్లి ఫ్యాక్టరీ వరకు వెళ్తుంది. గతంలో కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇండ్లు ఇచ్చారు. అయితే ఈ ఇళ్లపై నుంచి హెచ్‌టి వైరు లైన్ వెళ్తూ ప్రమాదకరంగా మారింది. కొంత మంది తమ ఇండ్లపైకి ఎక్కేందుకు కూడా భయపడుతున్నారు. ఈ హైటెన్షన్ విద్యుత్ వైరు ప్రమాదకరంగా మారిందని, ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 1500 కుటుంబాలకుపైగా నివాసం ఉంటున్నారు.

ప్రమాదకరంగా ఉంది



రెండు దశాబ్దాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నాం. ఇంటి పైనుంచి వెళ్లే విద్యుత్ లైన్ ప్రమాదకరంగా ఉంది. బిల్డింగ్‌పైకి వెళ్లాలంటేనే భయమైతుంది. వర్షాకాలంలో ఈదురుగాలులకు ఈ విద్యుత్ తీగలు ఊగీసలాడుతుండటంతో మరింత ఆందోళనకు గురి అవుతున్నాం. ఈ సమస్యపై విద్యుత్ అధికారులు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. – టి. సైదులు, ప్రకాశ్‌నగర్(మిర్యాలగూడ)

ఇక్కడ ఉండేది నిరుపేదలే



ప్రకాశ్‌నగర్‌లో నివాసం ఉండేవారు అందరు నిరుపేదలే. కూలీ పనులకు వెళ్తేనే గడిచే పరిస్థితి. ఈ విద్యుత్ లైన అత్యంత ప్రమాకరంగా మారింది. వాటిని తొలగించాలనే అనేక సార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వర్షాలు వస్తే అక్కడక్కడ హెర్త్ వస్తుంది. ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలి. – మేకల నిరంజన్ ప్రకాశ్‌నగర్(మిర్యాలగూడ)

డిప్యుటేషన్ రద్దు చేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని శిల్గాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఇతర పాఠశాలకు డిప్యుటేషన్‌పై వెళ్తుండటంతో తమ పిల్లలకు అన్యాయం జరుగుతుందంటూ గ్రామస్తులు మంగళవారం పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సదుద్దేశ్యంతో తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు సైతం పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై నమ్మకంతో చుట్టు పక్కల నాలుగు గ్రామాల నుంచి విద్యార్థులు శిల్గాపురం పాఠశాలకు వచ్చి విద్యనభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎంఈవో త్వరలోనేఉపాధ్యాయుడిని తిరిగి ఇదే పాఠశాలకు రప్పిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన విరమించారు. నిరసన తెలిపిన వారిలో వల్లందాస్ వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి శ్రీనయ్య, ఉపేందర్, పిట్టల శంకర్, కోటేశ్, బుచ్చిబాబు, బిక్షం, ముత్తయ్య పాల్గొన్నారు.

అసోసియేట్ అధ్యక్షుడిగా విజయ్ భాస్కర్



విజయ్‌భాస్కర్

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పీఏపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విజయ్ భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన టీఎంటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజుజాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డిలకు కతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం



మాట్లాడుతున్న వీరేందర్ గౌడ్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కూలిపోవడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ జోస్యం చెప్పారు. మంగళవారం పట్టణంలోని నల్లగొండ రోడ్డులో ఎంవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన స్వచ్ఛ సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశంలో పాల్గొన్న అనంతరం రెడ్డికాలనీలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయో ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి. జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, ఎడ్ల రమేష్, ఊేపాల పురుషోత్తంరెడ్డి, కొండేటి సరిత, బండారు ప్రసాద్, కంచుకొమ్ముల వేణు, సీతారాంరెడ్డి. అశోక్‌రెడ్డి, వెంకటరమణ, సత్యప్రసాద్, శేఖర్, చిల్లంచర్ల అభిరామ్, పెద్దబోయిన వెంటరమణ, లక్ష్మారెడ్డి, యాదగిరి, శివ శంకర్, జానాబాయి, రమణ, మహేందర్, నవీన్, విశ్వనాథం ఐల శ్రీనివాస్, రాంప్రసాద్ తదితరులున్నారు.

చెత్త వాహనాలకు జీపీఎస్

- పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు కీలక నిర్ణయం



మిర్యాలగూడ మున్సిపాలిటీలోని చెత్త ఆటోలు

మిర్యాలగూడ టౌన్ : గాడితప్పిన పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు మున్సిపల్ శాఖ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. మున్సిపాలిటీలోని చెత్త వాహనాలన్నింటికి జీపీఎస్ పరికరాలను అమర్చనున్నది. చెత్త వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకవచ్చింది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులుండగా మరో 30 వరకు మురికివాడలున్నాయి. ఆయా వార్డుల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం లక్షా 33 వేల 758 మంది ఉన్నారు. మున్సిపాలిటీ విస్తీర్ణం 28.36 కిలో మీటర్ల వరకు విస్తరించింది. పారిశుద్ధ్య కార్మికులు మొత్తం 312 మంది ఉండగా వీరిలో 278 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులున్నారు. వీరి ద్వారా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నుంచి ప్రతి రోజు సుమారు 70 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేకరిస్తున్నారు. ప్రధానంగా తడి చెత్త సేకరణ 4.5 మెట్రిక్ టన్నులు, పొడి చెత్త సేకరణ 3.12 మెట్రిక్ టన్నుల సేకరిస్తున్నారు. అయితే ఈ ఆటో కానీ, ట్రాక్టర్ కానీ ఏఏ ప్రాంతాల్లో తిరుగుతుందో జీపీఎస్ ద్వారా పూర్తి స్థాయిలో తెలిపొంతుంది. ఇంటింటి చెత్త సేకరణను గాడిలో పెట్టేందుకు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ పారిశుద్ధ్య సిబ్బంది ఆదేశించారు. అదే విధంగా అన్నీ చెత్త వాహనాలకు జీపీఎస్ పరికరాలు ఏర్పాటు చేశామని అధికారులు అంటుప్నారు. చెత్త సేకరణలో ఎవరు అయినా నిర్లక్ష్యంగా ఉంటే అందుకు సంబంధించిన అధికారులపై చర్యలను తీసుకునేందుకు మున్సిపల్ శాఖ ప్రత్యేక చర్యలను చేపట్టింది.

ప్రతి వాహనానికి జీపీఎస్ విధానం



మిర్యాలగూడ మున్సిపాలిటీలో చెత్త వాహనానికి తప్పని సరిగా జీపీఎస్ విధానాన్ని అమలు చేస్తున్నాం. మున్సిపల్ రాష్ట్ర శాఖ నుంచి ఈ అదేశాలను పక్కాగా అమలు చేస్తున్నాం. పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త ఆటోలలో మున్సిపల్ పడవేయాలి.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

బీసీలందరూ ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో బీసీలందరూ ఏకమై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణాలో అత్యధికంగా ఉన్న బీసీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలను విస్మరించిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన బీసీలకు అన్ని విధాలుగా అన్యాయం చేస్తుందని ఆరోపించారు. బీసీలు ఇప్పటికైనా బీసీలను అ ఐగతొక్కలన్నారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రవల్లి గంగాధర్, అనిల్, గడోవ కిరణ్, సైదులు, మహేష్, నరేష్, వేణు, సురేష్ తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : దేవరకొండలో సెప్టెంబరు 28, 29వ తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పట్టణంలోని గాంధీపార్క్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కుర్ర శ్రీదేవి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈనెల చివరిలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో నాల్గొననున్నది. రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీదేవిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురువ, ఉపాధ్యాయులు ప్రవీణ్, రాంరెడ్డి, చారీ, పీఈటీ కిరణ్‌కుమార్, ఎలిషా, రజియా, సలిమాలతో పాటు ఉపాధ్యాయ బృంధం ప్రత్యేకంగా అభినందించారు.

మల్టీపర్పస్ వర్కర్లకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెద్దవూర: జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్‌లకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్లకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మానె ఉమాదేవి, మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్, ఎంపీఓ సుధీర్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

త్రిపురారం : మండలంలోని రాగపడ గ్రామానికి చెందిన రమావత్ సావులి ఆనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. దీంతో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి రాగడపలో సావులి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో చేపూరి మట్టయ్య, మురావత్ రామచంద్రు, దనావత్ కేసు, నాగ పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వాసవీ మాత ఆలయంలో దసరా సందర్భంగా నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య మంగళవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, నీల లక్ష్మయ్య, రాచమల్ల నరసింహ, బూరుగుకుమార్, విఠల్, కంశెట్టి శ్రీనివాస్, నీలా విజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్‌గా కర్నాటి రమేష్

మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం నిర్వహించిన లయన్స్‌క్లబ్ సమావేశంలో ఉత్తమ ప్రెసిడెంట్‌గా కర్నాటి రమేష్ లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ కేఎస్.ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ముక్కపాటి వెంకటేశ్వర్లు, జాడి రాజు, గుండా గోపాలకృష్ణ, మల్లారెడ్డి, డైమండ్ శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, అనంతరెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, ఎనగండ్ల లింగయ్య సాధినేని శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కర్నాటి రమేష్

ఉత్తమ సేవకులకే సమాజంలో గుర్తింపు



వాలుని సన్మానిస్తున్న మండల విద్యాధికారి రమావత్ రవి

త్రిపురారం : ఉత్తమ సేవకులకే సమాజంలో గుర్తింపు లభిస్తుందని త్రిపురారం ఎంఈఓ రమావత్ రవి, నిడమనూరు ఎంఈఓ లావూరి వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబార్డినేటర్ ధనావత్ వాలు పదవి విరమణ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులతో కలిసి వాలును శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాలు స్వీపర్ స్థాయి నుంచి అటెండర్ వరకు ఉద్యోగ నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సర్వీస్ పూర్తి చేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, గోపి, గౌతమ్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, నరసింహ, స్వామి, లక్ష్మీ, మాలోతు దశరథ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మీ, యూన్సీ, నరేందర్, లలిత, నీలిమ, తిరుపతమ్మ, రాము, విజయ, లక్ష్మీ పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ సాగుతో అధిక లాభాలు



అవగాహన కల్పిస్తున్న కృష్ణయ్య

వేములపల్లి (మాడ్గులపల్లి): రైతులు డ్రాగన్ ఫ్రూట్ సాగు వల్ల అధిక లాభాలు గడించవచ్చని డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టన్షన్ సర్వీసెస్ ఫర్ అగ్రి ఇన్‌పుట్స్ డీలర్స్ ఫెసిలిటేటర్ టి.కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆయన మాడ్గులపల్లి మండలంలోని చంద్ర వ్యవసాయ క్షేత్రంలో తండు సైదులు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, శ్రీగంధం, మామిడి, బత్తాయి సాగు పట్ల డిప్లొమా కోర్స్ డీలర్లకు, రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్రి డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ: మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్, డాక్టర్స్ కాలనీల్లో నిర్వహించే స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలవారు, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో గల నేతాజీ హైస్కూల్‌లో మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దాసరాజు జయరాజు, మురళియాదవ్, కేపీ రాజు, ఉపాధ్యాయులు భీమ్లానాయక్, సూరి, అలివేలు, సునిత, కళ్యాణి, జబీన్ బేగం, నందిని, శోభ, సైదమ్మ తదితరులున్నారు.

● విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలు



మిర్యాలగూడ : బతుకమ్మ ఆడుతున్న చైతన్య పాఠశాల ఉపాధ్యాయినులు



మిర్యాలగూడ: బహుమతి ప్రదనం చేస్తున్న కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి



వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



త్రిపురారంలో ఆల్ఫా పాఠశాలలో..



పెద్దవూర శాంతినికేతన్ పాఠశాలలో..



హాలియా డిగ్రీ కళాశాలలో..



పీఏపల్లి శ్రీ సాయి కృష్ణవేణి పాఠశాలలో ..



వేములపల్లి : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు



మిర్యాలగూడ : డౌహిల్ స్కూల్లో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



కొండమల్లేపల్లి : బతుకమ్మలతో విద్యార్థినులు

త్రుటిలో తప్పిన ప్రమాదం

కొండమల్లేపల్లి : 133 కేవీ విద్యుత్ లైన్ తీగలు తెగి పడిన ఘటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మంగళవారం కొండమల్లేపల్లిలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులోని విద్యుత్ ఉప కేంద్రం నుంచి నాంపల్లికి విద్యుత్ సరఫరా చేసే 133 కేవీ విద్యుత్‌లైన్ వినాయక్‌నగర్ కాలనీలోని ఇళ్ల మీదుగా వెళ్తుంది. కాగా మంగళవారం విద్యుత్ లైన్ తెగిపడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పినట్లయ్యింది. కాలనీకి చెందిన రఘుమారెడ్డి ఇంట్లో విద్యుత్ వైర్లు విద్యుత్ ఉపకరణాలు పూర్తిగా కాలిపోయాయి.

గ్రాస్ కట్టర్‌ల పంపిణీ

పెద్దవూర: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు గ్రాస్ కట్టర్‌లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ మానె ఉమాదేవి అన్నారు. గతంలో ఎనిమిది గ్రామ పంచాయతీలు మాత్రమే గ్రాస్ కట్టర్‌లను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయతీలు ఉండగా మిగతా 18 జీపీలకు మంగళవారం గ్రాస్ కట్టర్‌లను కొనుగోలు చేసి ఆయా పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.